# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 143 | వరంగల్ | బుధవారం, 18 ఫిబ్రవరి 2026 | పేజీలు : 02







# జనగామలో ఉత్కంఠకు తెర

- కాంగ్రెస్ కు చైర్ పర్సన్, బిఆర్ఎస్ కు వైస్ చైర్మన్
- లక్కీ డ్రా లో బాలామణి, పర్వతాలు విజయం



**జనగామ, పాలకుర్తి వాణి :** జనగామ మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించినట్లు ప్రిసైడింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గోపీరామ్ తెలిపారు. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక సోమవారం వాయిదా పడగా.. మంగళవారం కాంగ్రెస్ కు చైర్ పర్సన్, బిఆర్ఎస్ కు వైస్ చైర్మన్ డ్రా పద్ధతిలో దక్కాయి. మున్సిపాలిటీ కార్యాలయం హాల్ లో పిఓ, ఆర్డీవో ఈ ప్రక్రియను నిర్వహించారు. దీంతో నరాలు తెగే ఉత్కంఠకు తెర పడింది. అధికారులు కార్యాలయ పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి డిసిపి రాజమహేంద్ర నాయక్ పర్యవేక్షించారు. పోలీసులు జనగామను జల్లెడ పట్టి బందోబస్తు చేపట్టారు.



# రేవంత్ రెడ్డిది దుర్మార్గపు పాలన

- మాజీ మంత్రి దయాకర్ రావు
- తీవ్ర భావోద్వేగానికి గురై కంటతడి పెట్టిన మాజీ మంత్రి

**తొర్రూరు, దేవరుప్పల, పాలకుర్తి వాణి :** చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో భాగంగా నూతనంగా గెలుపొందిన కార్పొరేటర్లతో కలిసి తొర్రూరుకు వచ్చిన మాజీ మంత్రి దయాకర్ రావు ను పోలీసులు అరెస్టు చేసి నరసింహులు పేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. నినాదాలు చేయడంతోనే ఆయన అదుపులోకి తీసుకున్నారు. నరసింహులపేట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పాలనపై మండిపడ్డారు. పోలీసులు అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. మెజార్టీ ఉన్న అధికార దాహంతో చైర్మన్, వైస్ చైర్మన్ ను గెలుపొందారని వాపోయారు. తన కార్యకర్తలు అనుక్షణం కష్టపడ్డ ఫలితం దక్కలేదని కంటతడి పెట్టారు. దేవరుప్పులలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర, మాజీ ఎంపీ మలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.



## తొర్రూరు మున్సిపల్

# కాంగ్రెస్ కైవసం

**డ్రామాలు, ఉత్కంఠకు తెర, ఊపిరి పీల్చుకున్న పోలీసులు**

**తొర్రూరు, పాలకుర్తి వాణి:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వశమైంది. మున్సిపల్ చైర్మన్‌గా తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్‌గా సోమా రజిని రాజశేఖర్ డ్రా పద్ధతిలో ఎన్నికయ్యారు. విజయం అనంతరం గెలిచిన అభ్యర్థులను ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, హనుమండ్ల ఝాన్సీ రెడ్డి సన్మానించి అభినందనలు తెలియజేశారు. చివరికి ధర్మం గెలిచింది అని వారు వ్యాఖ్యానించారు.





## సోమన్న ఆలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు


2



# సోమేశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలు

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** సోమేశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఆలయంలో డోలారోహణము, వసంతోత్సవం, పల్లకి సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు వసంతోత్సవాన్ని కోలాహలంగా చేపట్టడంతో భక్తులు తన్మయంతో మునిగితేలారు. ఈవో లక్ష్మీ ప్రసన్నతో పాటు సూపరింటెండెంట్ వెంకటయ్య, అర్చకులు డివిఆర్ శర్మ, అనిల్ శర్మ పాల్గొన్నారు.





తొర్రూరు మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్న అనంతరం చైర్మన్ శ్రవణ్ కుమార్ తో కలిసి విజయ సంకేతం చూపిస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి



విజయోత్సవంలో పాల్గొన్న చైర్మన్ శ్రవణ్ కుమార్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి, ఎంపీ కావ్య

# పోలీస్ క్రీడల్లోనే తొలి గోల్డ్ మెడల్

■ **బోణి కొట్టిన వరంగల్ కమిషనరేట్**

**హనుమకొండ, పాలకుర్తి వాణి :** నాలుగో తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ డ్యూటీ మీట్ లో వరంగల్ కమిషనరేట్ పోలీసులు బంగారు పతకంతో బోణి కొట్టారు. ఈ క్రీడల్లో పది కిలోమీటర్ల పరుగు పందెంలో వరంగల్ రిజర్వ్ విభాగానికి చెందిన గూగులోత్ మౌనిక గోల్డ్ మెడల్ సాధించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పతకాల ఖాతా ప్రారంభించింది. ఈ మెడల్ సాధించిన మౌనికను పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందనలు తెలిపారు.






# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**పెద్దవంగర, పాలకుర్తి వాణి :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ సేవా తరుణి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి బుధారపు శ్రీనివాస్ అధ్యక్షతన నోట్ బుక్స్ పంపిణీ చేపట్టారు. సర్పంచ్ పారిజాత సురేష్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీదేవి రెడ్డి పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాగా చదవాలన్నారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీదేవి మాట్లాడుతూ.. విద్యార్థులకు స్నాక్స్ అందించడం సంతోషకరమని అన్నారు . మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ సేవలను కొనియాడారు.

# ఈనెల 23న మంత్రివర్గ సమావేశం

**హైదరాబాద్, పాలకుర్తి వాణి:** ఈనెల 3న క్యాబినెట్ సమావేశం జరగనుంది. విద్య, వైద్యంతోపాటు భూ సేకరణ, భూముల కేటాయింపు ఉద్యోగాల భర్తీ తదితర అంశాలపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. అలాగే పంచాయతీ ఎన్నికలు, నగర పురపాలిక సంస్థల ఎన్నికల్లో భారీ విజయంతో మంచి జోష్ లో ఉన్న కాంగ్రెస్.. ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలను కూడా నిర్వహించే అవకాశం ఉందన్న ప్రచారం కొనసాగుతోంది. మరోపక్క ఒక ట్రెండు రోజుల్లోనే ముఖ్య నేతలు ఢిల్లీకి వెళ్లి అధిష్టానం పెద్దలను కలిసే అవకాశం ఉంది. రైతు భరోసా నిధుల విడుదలపై కూడా చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది.

# అన్నదానం చేయడం పుణ్య కార్యం

**పాలకుర్తి వాణి, జనగామ :** ఆకలితో ఉన్న అవసరార్థులకు అన్న ప్రసాద వితరణ చేసి ఆదుకోవడం పుణ్య కార్యం అని లయన్స్ క్లబ్ జనగామ బి బాయ్స్ అధ్యక్షుడు లయన్ కన్న శ్రీనివాస్ అన్నారు. మంగళవారం క్లబ్ సభ్యుడు యాంసాని నవీన్, శ్రీనివాసు సోదరుల నానమ్మ తాతయ్య లచ్చమ్మ నాగయ్య దంపతుల స్మార్కార్థం అన్న ప్రసాద వితరణ చేశారు. జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి మరియు గీతాశ్రమ వద్ద నిర్వహించిన కార్యక్రమాల్లో క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ లయన్స్ సభ్యులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రుల పుట్టిన రోజు లేదా వేరే సందర్భాలలో అన్న ప్రసాద వితరణ చేసి ఆకలి తో ఉన్న అవసరార్థులను ఆదుకున్నామనే సంతృప్తిని పొందవచ్చునని అన్నారు. ఈ రోజు కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మంగ వెంకటేశ్వర్లు, పూర్వ అధ్యక్షుడు లగిశెట్టి కిషోర్, ఉపాధ్యక్షుడు కోడిపాక బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341